మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



## పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం

### వార్షిక ప్రణాళికపై కలెక్టర్ సమీక్ష

**నారాయణ పేట, అక్టోబరు 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు సంబంధించిన వార్షిక ప్రణాళిక తయారీపై కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌చ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించి రైతుల ఆదాయం పెంపొందించడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమ శాఖకు సంబంధించిన అన్ని పారామీటర్లు చేర్చుతూ బేస్‌లైన్ సర్వే ఆధారంగా వార్షిక ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఐదేళ్ల సమగ్ర ప్రణాళికను కూడా రూపొందించాలని సూచించారు. వ్యవసాయ పశుసంవర్ధక మత్స్య, హార్టికల్చర్ శాఖలు తమ ప్రణాళికలను డాక్యుమెంటరీ, పీపీటీ రూపంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సాయిబాబా, డీఆర్డీఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మత్స్యశాఖ అధికారి రహమాన్, నాబార్డ్ మేనేజర్ షణ్ముఖ చారి తదితరులు పాల్గొన్నారు.



వార్షిక ప్రణాళికపై సమీక్షిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

### గడవులోగా
## అనుమతులు ఇవ్వాలి
### - కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్30,ప్రభాతవార్త :** జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో కలెక్టర్ సమావేశంలో పరిశ్రమలకు సంబంధించిన సమస్యలపై క్షుణ్ణంగా చర్చించారు.టీ ప్రైడ్‌పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన ఇద్దరికి, షెడ్యూల్డ్ తెగలకు చెందిన 6గురికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో సి.ఎస్.ఆర్.కింద ప్రభుత్వ పాఠశాలల్లో,పి.హెచ్.సిలలో సదుపాయాలు,వైద్య పరికరాలు ,వసతులకు నిధులు మంజూరు చేయాలని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులను కలెక్టర్ కోరారు.సమావేశంలో స్నేహా ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్ కింద అడ్డాకుల పి.హెచ్.సి.కి లక్ష 80 వేల రూ.ల విలువైన వైద్య పరికరాలు,సౌత్ ఆసియా సిరామిక్స్,బాలానగర్ వారు మహమ్మదా బాద్ పి.హెచ్.సి కి 5 లక్షల రూ.ల విలువైన వైద్య పరికరాలు జిల్లా కలెక్టర్ కు అంద చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదయ్య,టి.జి. ఐ ఐ సి డిప్యూటీ జోనల్ మేనేజర్ గణేష్,వివిధ శాఖల అధికారులు,పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలుడిని మింగిన గుంత

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమా?
- స్తంభం కోసం తీసిన గుంతలోపడి మృత్యువాత

**మిడ్జిల్,అక్టోబర్ 30,ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి పసిప్రాణం బలై పోయిన ఘటన మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలో విద్యుత్ అధికారులు స్తంభాలు పాతేందుకు గుం తలను తీశారు. ఈ క్రమంలో రెండు రోజులుగా భారీ వర్షంపడడంతో గుంత లోకి వర్షపునీరు చేరింది. గురువారం అదే నీటి గుంతలో పడి బాలుడు సిద్ధార్థ (7) మృతి చెందాడు. ఆడుకుంటూ వెళ్లిన బాలుడిని ఎంత వెతికినా కనిపించక పోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు గుంతలో పడి మృతిచెందినట్లు గుర్తించారు. విద్యుత్ పోల్ కోసం తీసిన గుంతను విద్యుత్ అధికారులు పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బాలుడి మృతిచెందాడని స్థానికులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వర్షపు నీరు గుంతలో నిలువ ఉండడం జరిగింది.. బాలుడు ఆడుకుంటూ వెళ్లి నీటి గుంతలో పడి మరణించాడని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.


స్తంభాలు పాతేందుకు తీసిన గుంత


సిద్ధార్థ


పెబ్బేర్ హాస్పిటల్ బిల్డింగ్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

### పెబ్బేరు ఆస్పత్రిని
## సందర్శించిన కలెక్టర్
### 30 పడకల ఆసుపత్రి పనులు వెంటనే ప్రారంభించాలి : కలెక్టర్

**పెబ్బేరు,అక్టోబరు 30 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు శరవేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ నూతనంగా నిర్మిస్తున్న ముప్పై పడకల ఆసుపత్రి స్థలంతో పాటు నిర్మాణ మ్యాప్‌ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణపనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పక్కన ఉన్న భవనాల్లోకి తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఆస్పత్రికి వచ్చే రోగులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి వేగంగా భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ వివరాలను హెల్త్ యాప్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ అరిఫుద్దీన్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇతర వైద్యాధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### అసమ్మతి రాగమా..?
# అసంతృప్తా..??

- మొన్న జనంపల్లి అనిరుధ్ రెడ్డి..
- నిన్న యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- సొంత పార్టీ పైనే విమర్శనాస్త్రాలు..
- నిధులు లేవంటూ ఒకరు..
- మంత్రుల ఇలాకాకే నిధులు మళ్లిస్తున్నారు అంటూ మరొకరు..
- పాలమూరు కాంగ్రెస్లో ముసలం



**మహబూబ్‌గర్ బ్యూరో, అక్టోబర్ 30 ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి రాగం మొదలైంది. అవకాశం ఉన్నప్పుడల్లా తమ భావాన్ని నిర్మొహమాటంగా చెబుతూ సొంత పార్టీ నే ఇరుక్కున్న పెట్టే పనిలో పడ్డారు... వారు ఎవరో కాదు ఒకరు మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కాగా మరొకరు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.. ఎమ్మెల్యేలకు ఖర్చు చేయడానికి నిధులు లేవని ఒకరు చెబితే, మరొకరేమో మంత్రుల ఇలా కాకే నిధులన్నీ వెళుతున్నాయంటూ సొంత పార్టీ పైన విమర్శల బాణాలను ఎక్కుపెట్టారు.. ఇది అసమ్మతి రాగమా లేక అసంతృప్తి ఆ కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది..

మహబూబ్నగర్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసింది. జడ్చర్ల నుంచి కొత్తగా యువ నాయకుడు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగా మహబూబ్‌గర్ నియోజకవర్గం నుంచి సీనియర్ నాయకుడు , రాజకీయ వేత్త, విద్యావేత్త యెన్నం శ్రీనివాస్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసింది. ఇంతవరకు బాగానే ఉన్నా..గత రెండు మూడు నెలలుగా సొంత పార్టీ విషయంలో తనదైన వైఖరిని నిర్మోహమాటంగా చెబుతూ వార్తల్లో నిలుస్తున్నారు వీళ్ళిద్దరూ. అందులో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఒక అడుగు ముందుగానే ఉన్నారు. అవకాశమున్నప్పుడల్లా అధికార పార్టీని ఇరుకునపెట్టేలా స్టేట్మెంట్లు ఇస్తూనే ఉన్నారు. " మంత్రుల నియోజకవర్గాలకే ఎక్కువగా నిధులు వెళుతున్నాయని, కొడంగల్ నియోజకవర్గంలో రూ.5000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, తనను కూడా జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు మరో రెండు సార్లు గెలిపిస్తే సీఎం అభ్యర్థిని అవుతానని అంటూ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ మాట్లాడిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వైరల్ అయ్యాయి.. కాంట్రాక్టులన్నీ ఆంధ్ర వాళ్లకు ఇస్తున్నారని గతంలోనూ మరో బాంబు పేల్చిన విషయం అందరికీ తెలిసిందే..మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి " ఎమ్మెల్యేలకు నిధులు లేవంటూ" చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీసాయి. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్లు అప్పుచేసి ఏం చేసిందో తెలువదని, ఎమ్మెల్యేలకు మాత్రం రెండు లక్షల నిధులు కూడా లేవంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయ్యాయి. ఒక విద్యావేత్త రాజకీయవేత్త సీనియర్ నాయకుడిగా పేరు ఉన్న యెన్నం ఒక్కసారిగా ఇంత పెద్ద స్టేట్మెంట్ ఇవ్వడం ఉమ్మడి జిల్లాలోనే కాదు రాష్ట్ర రాజకీయాలను కుదుపేసిందని చెప్పవచ్చు.

### వాస్తవమూ లేకపోలేదు..

మహబూబ్‌గర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో 100 నిజం ఉంది అని సొంత పార్టీ నాయకులు చెప్పడం అందరినీ ఆలోచింపజేస్తున్నది. వాస్తవానికి ఎమ్మెల్యేలకు నిధులు లేకపోవడంతో ఏం చేయాలో తోయని పరిస్థితి నెలకొన్నది. ఏదైనా చిన్న చిన్న పనులకు గ్రామాల నుంచి ఎమ్మెల్యేను కలవడానికి వచ్చిన నాయకులకు కనీసం హామీ ఇవ్వలేని స్థితిలో ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. కనీస మౌలిక వసతులు కల్పించడానికి కూడా నిధులు లేకపోవడం ఆలోచించదగ్గ విషయమే అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే విషయాన్ని చెబుతూ గతంలో యెన్నం ఒక ఆర్టికల్ కూడా రాయడం మరింత చర్చకు దారితీసింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తప్ప సొంతంగా ఎమ్మెల్యేలు ఒక నిర్ణయం తీసుకొని ఏదైనా పనులు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని నాయకులు చెబుతున్నారు. గత 7, 8 నెలల కిందట కొంతమంది ఎమ్మెల్యేలు కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని సొంత పార్టీ పైనే అసమ్మతి రాగం వినిపించడంతో మొదలైన చర్చ సందర్భం వచ్చినప్పుడల్లా అవకాశం వచ్చినప్పుడల్లా అదే కోవలో తమ ఉద్దేశాలను చెబుతూ పార్టీని అధిష్టానాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా వీరి వెనక ఇంకెవరైనా ఉన్నారా, ఎవరైనా వీరితో మాట్లాడిస్తున్నారా లేదా వీరి సొంత ఏజెండానా అనే విషయాలపై పూర్తి వివరాలు తెలియాలంటే మరి కొంతకాలం వేచి చూడాల్సిందే..

## తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో ఉండాలి
- కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్
- పాల్గొన్న ఉమ్మడి పాలమూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు



పాల్గొన్న కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకీ


వీసీలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్30,ప్రభాతవార్త:** మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, పశు, ఆస్తి నష్టం వంటివి జరగకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని మంత్రులు ,జిల్లా కలెక్టర్లు ,ఎస్పీలు,జిల్లా అధికారులతో తుఫాను ప్రభావం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది, దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నా ఇది వరి కోతల కాలం అయినందున అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అందరి సెలవులు రద్దు చేసి క్షేత్ర స్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని, అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలి. వాగులు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.ముందు జాగ్రత్త చర్యగా అన్ని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉంటూ ప్రాజెక్టుల్లో కొద్ది మొత్తంలో ఖాళీగా ఉంచుకోవాలి. పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ప్రాణ నష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇన్చార్జిలను నియమించాలి. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి. వర్షాల దృష్ట్యా పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య - మిగతా3లో..

### ధాన్యం కొనుగోళ్లపై
## కంట్రోల్ రూం ఏర్పాటు
### - కలెక్టర్ విజయేంద్ర బోయి వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్30,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోళ్లపై ఫిర్యాదులకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు వానాకాలం సీజన్ 2025 26 సంవత్సరానికి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు, ఏదైనా సమస్యల ఫిర్యాదుల కోసం ఫోన్ నెంబర్ కు7995050811 తెలియ చేయవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం విక్రయించే రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం శుభ్రం చేసి, తేమ శాతం 17 లోపు ఉన్నపుడు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కలెక్టర్ రైతులకు సూచించారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
### నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్


రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

3

### హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై
## రాకపోకలు నిలిపివేత
### వాహనాల దారి మళ్లింపు.. తాత్కాలికంగా పునరుద్ధరణ పనులు


లతీపూర్ గ్రామ శివారులో దెబ్బతిన్న జాతీయ రహదారిపై పునఃరుద్ధరణ పనులు


వరద తాకిడికి కొట్టుకుపోయిన జాతీయ రహదారి

**ఉప్పునుంతల, అక్టోబరు 30 ప్రభాతవార్త :** శ్రీశైలంహైదరాబాద్ ప్రధాన రహదారిలోని లతీపూర్ గ్రామ శివారులో ఉన్న డిండి అలుగు ప్రాంతంలో జాతీయ రహదారి ధ్వంసమైంది. బుధవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత జాతీయ రహదారి వర్షపు నీరు, దిండి అలుగు ఉధృతి దెబ్బకు జాతీయ రహదారి కొట్టుకుపోయింది. దీంతో అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి పల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజులు ఆదేశాల మేరకు ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ప్రస్తుతం ఈ మార్గం గుండా కాకుండా హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామం మీదుగా డిండి చింతపల్లి, అచ్చంపేట మండలం హాజీపూర్ మీదుగా దారి మళ్ళించారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి 765 దశాబ్ద కాలంలోనే దెబ్బ తినడంతో ఈ ప్రాంత వాసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం తోనే రోడ్డు పనుల నాణ్యత లోపించిందని పలువురు ఆరోపిస్తున్నారు. గురువారం టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఒత్తిడి మేరకు జాతీయ రహదారి 765 అధికారుల ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ వారు తాత్కాలికంగా పునఃరుద్ధరణ పనులు ప్రారంభించారు. స్వయాన అచ్చంపేట డిఎస్పి పల్లె శ్రీనివాసులు పునరుద్ధరణ పనుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా భారీ బందోబస్తు మధ్య పునరుద్ధరణ పనులు కొనసాగించారు. అదేవిధంగా మండలంలోని జాతీయ రహదారి నుంచి వెల్టూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై కల్వర్టు దెబ్బతింది. ఉప్పునుంతల నుంచి సదగోడు మీదుగా - మిగతా3లో..

వార్త
విలేకర్లు కావలెను
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విలేకరులుగా పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నాము. ఆసక్తి గల అభ్యుర్థులు తమ యొక్క బయోడేట సమర్పించగలరు.
ఈ క్రింది డేట్ లైన్‌లకు అభ్యర్థులు కావలెను
నారాయణపేట జిల్లా :
- నారాయణపేట రూరల్
- మరికల్
- కోస్గి
జోగులాంబ గద్వాల జిల్లా :
- గద్వాల టౌన్,రూరల్
- ధరూర్, కేటిదొడ్డి, గట్టు ,ఎర్రవల్లి
- మానవపాడు,ఉండవల్లి,రాజోళి
ఫోన్ నెంబరు : 9441615424

# అందరికీ ఆదర్శం అయ్యప్ప స్వాములు దీక్ష

**బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి**



**అయిజ అక్టోబర్ 30, ప్రభాతవార్త:** సనాతన ధర్మంలో ప్రతి ఒక్కరికి ఆ దర్శంగా నిలిచేది అయ్య ప్ప స్వాము లు దీక్ష అని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి పేర్కొ న్నారు. గురు వారం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా దీక్ష తీసుకునే స్వాములకు అన్నదా న కార్యక్రమం నిర్వహిస్తామని ఇందులో భాగంగానే పట్టణంలో నీ గుంత రామేశ్వర స్వామి దేవాలయం మరియు కట్టకింద తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ఉండే శివ స్వాము లు, అయ్యప్ప స్వాములు అమ్మవారి భక్తులు తమ ప్రవర్తన భక్తి సేవా సమాజానికి ఒక స్ఫూర్తి అని అన్నారు. ఇలాంటి స్వాములకు భిక్ష ఇవ్వడం అనేది కేవలం భౌతిక సాయం కాదని అది భక్తి గౌరవించే ధర్మం అని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కంపాటి భరత్, బీన్స్ అండ్ రావు, వీరయ్య ఆచారి లక్ష్మణ్ గౌడ్, బి వెంకటేష్, రామకృష్ణ, రాజశేఖర్, కృషి, తెలుగు నర్సింలు, కృష్ణా, సంతోష్, బసన్న గౌడ్ ,మరియు అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్చర్ల దవాఖానను 50పడకలుగా కుదించడం అన్యాయం

**- జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కే యాదయ్య**

**జడ్చర్ల, అక్టోబర్30,ప్రభాతవార్త:** జడ్చర్ల ప్రజల ఆరోగ్యపరంగా అవసరాల దృష్టిలో ఉంచుకుని మాజీ ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి రెండు జాతీయ రహదారులు జడ్చర్ల నుంచి పోవడం వల్ల ప్రజల అవసరాల కోసం జడ్చర్లలో 100 పడకల దవాఖాన మారిస్తే ప్రస్తుతం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కాంగ్రెస్ హయాంలో 50పడకల దవాఖానగా మార్చడం దారుణమని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కే యాదయ్య ఆరోపించారు. గతంలో లక్ష్మారెడ్డి హయాంలో బాలానగర్‌లో పీహెచ్‌సీని 30పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేశారని గత రెండు సంవత్సరాలుగా ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం జడ్చర్ల 100 పడకల నుంచి 50 పడకలుగా, బాలానగర్ 30 పడకల నుండి 23 పడకలుగా మార్చడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇది అన్యాయమని, దీనిని తీవ్రంగా వ్యతిరేకించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వీటి పై దృష్టి సారించాలని వీలైతే అప్‌గ్రేడ్ చేయాలి కానీ సేవలను కుదించ డం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

# పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సైకిల్ ర్యాలీ

**ఆరోగ్యానికి సేవకు చిహ్నం: జిల్లా ఎస్పీ డా.వినీత్**

**నారాయణ పేట, అక్టోబరు 30 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరు ల సంస్మరణ వారోత్సవాల సంద ర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా.వినీత్ పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పరేడ్ మైదానం నుండి ప్రారంభమైన ర్యాలీ సావర్కర్ సత్యనారాయణ అంబేద్కర్ చౌరస్తాల మీదుగా సాగి ఎస్పీ కార్యాలయంలో ముగిసింది.



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్పీ మాట్లాడుతూ ప్రతి రోజు సైక్లింగ్ చేయడం ఆరోగ్యాన్ని ఉత్సాహాన్ని పెంచుతుందని విధుల్లో సమర్థతకు దోహదం చేస్తుందని తెలిపారు. అమరవీరులను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ ర్యాలీ యువతకు పోలీస్ సిబ్బందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, శ్వేత, శిరీష, కృష్ణ చైతన్య, పిఈటి రమణ, యోగ సభ్యులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**అయిజ అక్టోబర్ 30, ప్రభాతవార్త:** గత వారం రోజుల క్రితం మండల పరిధిలోని బింగిదొడ్డి గ్రా మ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెంది న డ్రైవర్ మాల వీరేష్ కుటుంబానికి గురువా రం జిల్లా డ్రైవర్ యూనియన్ సంఘం నాయకులు ఆర్థిక సాయం అందించారు. ఇందులో భాగం గా డ్రైవర్ యూనియన్ సంఘం జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ డ్రైవర్ వీరేష్ ఒక ప్రైవేట్ పాఠశాలలో బస్సు నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న సందర్భంలో అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడం కుటుంబానికి తీరని లోటు అని ఈ విషయాన్ని గమనించి డ్రైవర్ల యూనియన్ సంఘం ఆధ్వర్యంలో 36 వేల రూపాయలు మృతుడి కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మృతుడు కుటుంబాన్ని పాఠశాల యజమానులు కూడా మానవత్వంతో స్పందించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదం ఎలా జరిగిందన్న దానిపై పోలీసులు విచారణ జరిపి త్వరలోనే కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు తిరుమలేష్ ఉపాధ్యక్షులు మల్లేష్ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఎస్ఎఫ్ఐ రాస్తారోకో ర్యాలీ

**ఆత్మకూర్ అక్టోబర్30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థుల కు ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ సంబంధించి నిధులను తక్షణమే విడుదల చేయాలంటూ భా రత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం రోజు ఆత్మకూరు పట ్టణంలోని ప్రభుత్వ జూనియర్ మరి యు డిగ్రీ కళాశాల తరగతుల బహి ష్కరించి భారీ ర్యాలీ నిర్వహించారు.



ఆత్మకూరులో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

అనంతరం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 8650 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ రెండు దఫాలుగా 1200 కోట్లు విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి కళాశాల యాజమాన్యాలను మోసానికి గురిచేసిందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని తక్షణమే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి ప్రైవేట్ కళాశాల యజమానులు సర్టిఫికెట్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే పలు కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసినప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాఘవ వెంకటేష్ అఫ్రోజ్ తదితరులతో పాటుగా పలువు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

**ఉప్పునుంతల, అక్టోబరు 30 ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ తాకిడికి మంగళవారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను, డ్రైనేజీలను, ఇండ్లకు చేరుకున్న ప్రాంతాలను గురువారం తహశీల్దార్ సునీత, ఎంపిడిఒ వరుణ్ తేజ, జిపిఒ ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది అబ్రహార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లు పరిశీలించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని మద్దవోని పంపు కాలనీ వాసుల ఇండ్లకు వర్షపు నీరు చేరుకుంది.



ఉప్పునుంతలలో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తున్న దృశ్యం

దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ గ్రామపంచాయతీలో మద్దవోని పంపు వాసులు 6 కుటుంబ సభ్యులను తరలించి వారికి ఆశ్రమం కల్పించారు. గురువారం ఉదయం ఆశ్రమం పొందుతున్న కుటుంబ సభ్యులను అధికారులు పరామర్శించారు. దెబ్బతిన్న పంటల పరిశీలన మొంథా తుఫాన్ ఎఫెక్ట్ కు దెబ్బతిన్న వరి, పత్తి పంటలను మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్ ఆదేశాల మేరకు గురువారం మండల విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల, వెల్టూర్ గ్రామాలలో భారీ ఎత్తున పంట పొలాలు దెబ్బ తిన్నాయి. పంట పొలాలకు విస్తీర్ణ అధికారులు వెళ్లి పరిశీలించారు. పంట నష్ట నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు క్లస్టర్ల మండల విస్తీర్ణ అధికారిణి మంజుల, చిన్యా నాయక్, మహేష్ కుమార్, లక్ష్మి ్మ, రాగసంధ్య, సుమతిలు తెలిపారు.

# విద్యార్థులు నిత్యం కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**పెబ్బేరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు కలెక్టర్ ఘన స్వాగతం పలికి కళాశాలలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్‌లు సహా ఇతర సదుపాయాలను తనిఖీ చేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. బోధన సౌకర్యాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల గురించి అధ్యాపకులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్మితమైన హాస్టల్ భవనాన్ని సందర్శించి అందులో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. రెండు మూడు రోజుల్లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించి విద్యార్థులకు వసతి కల్పించే విధంగా అన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

సందర్భంగా కలెక్టర్ హాస్టల్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం క్రమశిక్షణ పాటిస్తూ ఏదో ఒక కొత్త నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉన్నత స్థాయికి చేరి తర్వాతి తరం విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. కలెక్టర్



పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

కళాశాల సందర్శనకు వచ్చిన సందర్భంగా సిబ్బంది కలెక్టర్‌ని శాలువాతో సత్కరించి మొమెంటో అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర, అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం

**ఆత్మకూర్ అక్టోబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజా ప్రభుత్వంలో భాగంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందించేలా కృషి చేస్తుందని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహ మతుల్లా అన్నారు. గురువారం రోజు ఆత్మకూరు పట్టణంలోని మండ ల పరిషత్ కార్యాలయంలో జరిగిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పది సంవ త్సరాలుగా పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో గత ప్రభు త్వం పూర్తిగా నిరక్ష్యంగా వ్యవహరించిందని ప్రజా ప్రభుత్వంలో మా త్రం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందింపజేసి పేదవా డి అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది



కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ఒక ఆత్మకూరు మండలంలోని రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి చొరవతో వేలాదిమందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామని అంతేకాకుండా ఆత్మకూరు పట్టణానికి పూర్వవైభం ఇచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లుగా ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రానున్నగ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగేందుకు చేయూతనందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ తాసిల్దార్ చాంద్ పాషా ఎంపీడీవో శ్రీపాద ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చేందర్ గౌడ్, బీసన్న, నాగన్న,, నాగేష్, గణేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ భూమిలకు వేలం పాట నిర్వహించి కాపాడాలి

**పెబ్బేరు,అక్టోబరు30 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి చెందిన 23.05 ఎకరాలభూమికి వేలం నిర్వహించి ఆదాయం ఆలయానికి చెందే వి ధంగా చూడాలని తిప్పాయిపల్లి గ్రామ రైతులు పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆలయానికి చెందిన 23.05 భూమికి గత కొన్ని సంవత్సరాల నుండి వేల నిర్వహించి వచ్చే ఆదాయంతో గ్రామంలోని ఆంజనేయ స్వామి ధూప,దీప నైవే ద్య ఖర్చులు నిమిత్తం ఉపయోగించుకునే వాళ్ళమని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఎండోమెంట్ అధికారులు ఈ నెల 15 తేదీన 23.05 ఎకరాల భూమికి వేలం నిర్వహించారు. వేలం పాడినవారు



తిప్పాయపల్లి గ్రామ దేవాలయ కమిటీ, గ్రామ ప్రజలు

ఎండోమెంట్ శాఖకు డబ్బులు చెల్లించలేదు. ఎండోమెంట్ అధికారులు వారి వేలాన్ని రద్దు చేసి తిరిగి ఈనెల 30 తేదీన వేలం నిర్వహించటానికి గ్రామంలో చాటింపు వేయించారు. కానీ రాత్రికి రాత్రే ఎండోమెంట్ అధికారులు ఆలయ కమిటీ సభ్యులకు వేలం వేయటం లేదని ఫోన్ ద్వార తెలిపినట్లు వారు తెలిపారు. అయితే గత కొంతకాలంగా ఆలయ భూమి వ్యవసాయం చేస్తున్న వారే 23.05 ఎకరాల భూమిని ఏ విధంగానైనా సొంతం చేసుకోవాలని ఉద్దేశంతో ఎండోమెంట్ అధికారులతో, అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కయి వేలంను రద్దు చేయించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తిప్పాయిపల్లి ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాముడు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఆంజనేయులు ఈవో దేవదాయ శాఖ వనపర్తి వివరణ పెబ్బేరు మండలం తిప్పాయపల్లి గ్రామ ఆంజనేయస్వామి ఆలయ భూముల వేలంపాట నిర్వహించాల్సి ఉండగా నోటిఫికేషన్ తర్వాత ఒక రోజుతో రైతులకు ఇబ్బంది కలుగుతుందని గురువారం జరగాల్సిన వేలంపాటను పై అధికారుల సూచన మేరకు రద్దు చేశామని ఈ వేలంపాటను 31 వ తారీకు నోటిఫికేషన్ వేసి నవంబర్ 6 తారీఖున తిప్పాయిపల్లి గ్రామంలో ఉదయం 11 గంటలకు ఉన్నతాధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తామని పెబ్బేరు మండల ఆలయ భూముల ఇన్చార్జి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆంజనేయులు వార్త ప్రతినిధికి చరవాణి ద్వారా సమాచారం అందించారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైని డిప్యూటీ కలెక్టర్

**మునగాల పాఠశాలను తనిఖీ చేసిన ట్రేని డిప్యూటీ కలెక్టర్**

**ఇటిక్యాల అక్టోబర్ 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభు త్వం ఇటీవల గ్రూప్ 1 ఫలితాలు విడుదల చేయ గా రాష్ట్రంలో 11 వ ర్యాంకు సాధించిన నల్గొండ జిల్లాకు చెందిన మనోజ్ కుమార్ రెడ్డిని గద్వాల జిల్లాకు ట్రైని డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డిని కేటాయించారు. అందులో భాగంగా గురు వారం ట్రేని డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి ఇటిక్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించా రు. ఈ సందర్భంగా తహసిల్దార్ వీరభద్రప్పతో మండల కార్యాలయంలో భూ సమస్యలు.గ్రామాల వివరాలు కార్యాలయంలో ప్రజలకు అందించే ధ్రువపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దారు వీరభద్రప్ప ట్రైనీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డితో మాట్లాడుతూ రెవిన్యూ శాఖ పరంగా ప్రతి అంశంలో ప్రజలకు ఈ శాఖ ద్వారా ప్రజలకు అందే ధ్రువపత్రాలు ప్రజలతో ముడిపడి ఉంటాయని వాటిని సకాలంలో విచారణ చేపట్టి రైతులు. మరియు ప్రజల సమస్యలు పరిష్కరించినట్లయితే వారు సంతోషపడతారని ట్రేనిడిప్యూటీ కలెక్టర్ కు వివరించారు. అనంతరం మునగాల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను అంగన్వాడి కేంద్రాలను ట్రైని డిప్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పరీక్షల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు పరీక్షలు



మునగాల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న ట్రైని డిప్యూటీ కలెక్టర్

రాస్తుండగా విద్యార్థుల విద్య ప్రమాణాలు మరియు కంప్యూటర్ ల్యాబ్. లైబ్రరీ గది పరిశీలించి పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం. కూరలు వండి పెడుతున్నారా అని అడిగారు. అంతేకాక అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి చిన్నారుల హాజరు. చిన్నారులకు గుడ్లు భోజనం సక్రమంగా వండి పెడుతున్నారా అని అంగన్వాడి టీచర్లను అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ వీరభద్రప్ప. ఎంఈఓ వెంకటేశ్వర్లు. గ్రామ పాలన అధికారి అలీ భాష. ఉపాధ్యాయులు. అంగన్వాడి టీచర్లు. పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలి



తహసీల్దార్ సునీతకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఉప్పునుంతల, అక్టోబరు 30 ప్రభాతవార్త : మండలంలో మొథా తుఫాన్ తాకిడికి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని గురువారం సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్ చేశారు. ప్రకృతి విపత్తు వల్ల భారీ ఎత్తున పంట పొలాలు దెబ్బతిన్నాయని, చేతికందే సమయంలో తుఫాన్ ప్రభావంతో పూర్తిగా రైతులు నష్టపోయారని తక్షణమే వ్యవసాయ అధికారులచే నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించి అంచనా వేసి వారికి ఎకరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని ఆయన డిమాండ్ చేస్తూ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం చేసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజుతో పాటు గొడుగు చంద్రయ్య, వెంకటయ్య తదితరులున్నారు .

# రెసిడెన్షియల్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లామైనార్టీ అధికారి రషీద్



కళాశాలను తనిఖీ చేస్తున్న జిల్లా మైనార్టీ అధికారి రషీద్

**నారాయణ పేట, అక్టోబరు 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ను జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎం.ఎ రషీద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉపన్యాసకులు విద్యార్థులు సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. బయోల జీ మ్యాథ్స్ తరగతులను ప్రత్యక్షంగా పర్యవేక్షించి బోధన విధానం విద్యార్థుల పాల్గొనడం పరిశీలించారు. తనిఖీలో భా గంగా కళాశాల వంటగది, స్టోర్‌రూమ్, నిత్యావసర సరకులు, కూరగాయలు, పాలు, గుడ్ల నిల్వలను పరిశీలించారు, గడువు ముగిసిన పాలు వాడరాదని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు, బియ్యం కడిగిన తరువాతే వండాలి. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు, పాత్రలు, పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

# బాల కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు

**నారాయణ పేట, అక్టోబరు 30 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్త పల్లి మండలంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసి బా లల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ కౌన్సిలర్ విజయ్ కుమార్, బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధ చట్టం బాల్య కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. కొత్తపల్లి ఎంఆర్ఓ విద్య హక్కు చట్టం అనాధ బాలల రక్షణపై వివరించారు. విజన్ ఎన్జీవో కోఆర్డినేటర్ రవి బాలికల ప్రాముఖ్యత పాక్సో చట్టం మిస్సింగ్ చైల్డ్ అంశాలు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 గురించి వివరించారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే 1098 కు కాల్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రజలు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, పంచాయతీ సెక్రటరీ, పోలీసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితో ప్రగతి పథంలో వనపర్తి పట్టణం..!

- రూ.1 కోటి రూపాయలతో 4వ వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు
- వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా మరో రూ. 50 లక్షల కేటాయింపు
- ఎమ్మెల్యే మేఘా రెడ్డికి మాజి కౌన్సిలర్ పద్మ పరుశురాం ప్రత్యేక కృతజ్ఞతలు



**వనపర్తి, అక్టోబరు 30 ప్రభాతవార్త:** వనపర్తి స్థానిక శాసనసభ్యులు తూడి మెఘారెడ్డి కృషితో రూ.18.75 కోట్ల నిధులు మంజూరీ వల్ల వార్డుల అభివృద్ధి కావడం జరిగిందని 4వ వార్డు మాజి కౌన్సిలర్ పద్మ పరుశురాం అన్నారు. ఈ సందర్భంగా గడిచిన ఏడాదిన్నర కాలంలో నాలుగో వార్డు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా రూ. 1 కోటి రూపాయల నిధులు మంజూరికీ కృషి చేశారని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన పనులు దాదాపు 90% పూర్తి కావడం జరిగిందని తెలిపారు. నాలుగో వార్డ్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేకంగా మరో రూ. 50 లక్షలు కేటాయించినందుకు వార్డు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. నల్లచెరువు మినీట్యాంక్ బండ్ పైన ప్రజల అవసరం నిమిత్తం రూ.30 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల కోరిక మేరకు రూ. 20 లక్షలతో మరొక ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారని వివరించారు. నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన రూ. 20 లక్షలతో ఆర్చి నిర్మాణం ఏర్పాటు చేశారని తెలిపారు. క్యాంటీన్ పార్కులు సంబంధించిన డెవలప్మెంట్ కొరకు దాదాపు రూ. 1కోటి నుండి 2 కోట్ల రూపాయలతో చేపడుతానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నరసింగాయ పల్లెలో రూ.85 లక్షలతో 5 లక్షల లీటర్ల వ్యయం గల వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం రూ. 50 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పాయిపల్లి డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఉంటున్న ప్రజలకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతుంటే స్పందించిన ఎమ్మెల్యే రూ.4 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పీజీ కళాశాల ప్రహరీ గోడ, సీసి రోడ్డు నిర్మాణానికి రూ.95 లక్షలు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న స్టేడియంను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే మేఘారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ మాత శిశు సంరక్షణ కేంద్రా నికి బెడ్లు సరిపోవటం లేదని 300 పడకల ఆసుపత్రిని నిర్మాణం చేసి త్వరలో వినియోగం తీసుకురానున్నారని తెలిపారు. గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న అప్పాయిపల్లి దగ్గర ఆర్టిఏ ఆఫీసు మంజూరి కోసం సంబంధిత శాఖ మంత్రిని ఎమ్మెల్యే కలిసి దానికి సంబంధించిన పూర్తి ఎస్టిమేట్ తయారు చేసుకొని త్వరలో వాటి పనులు ప్రారంభిస్తామని తెలియజేయడం జరిగిందన్నారు. బాలనగర్ ప్రాంత ప్రజల కోరిక మేరకు అక్కడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నిర్మించాలని కార్యాచరణ రూపొదించడం జరిగిందని వివరించారు. ప్రజల యొక్క జీవన విధానాలు పెంపొందించడానికి హైదరాబాద్ రోడ్డు అభివృద్ధి కోసం కోట్లా రూపాయలుతో వనపర్తి పట్టణాన్ని ప్రగతి పథంలో అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, అందుకు మాజి మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డుపల్లి పద్మ పరుశురాం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఆసుపత్రికి వచ్చిన పేషంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్

**మద్దూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం ఆమె మద్దూరు మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్‌సి) జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోగులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది హాజరు, స్టాక్ రిజిస్టర్, మందుల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని సూచిస్తూ, వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు తగిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. 30 ఏళ్లు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ తప్పని సరి ఆసుపత్రిలో రిజిస్టర్ ప్రకారం 95 మంది రోగులు ఉన్నప్పటికీ 75మందికి మాత్రమే మందులు ఇచ్చిన విషయంపై కలెక్టర్‌ప్రశ్నించగా, మిగతావారు కేవలం పరీక్షలకే వచ్చారు"అనిఫార్మాసిస్టు వివరించారు. పాఠశాలల్లో క్రమ శిక్షణ- నాణ్యమైన భోజనం పై దృష్టి పెట్టాలన్నారు. తరువాత కలెక్టర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతోమాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి అన్నారు. విద్యార్థులకు అందించే భోజనంపైఆరా తీసి, ఫుడ్ సేఫ్టీ చాలా ముఖ్య మని, భోజనం అందించే ముందు మెస్ కమిటీ ద్వారాటేస్ట్ చేయాలని సూచించారు. మెస్ కమిటీ ఏర్పాటు పై, సభ్యుల సంఖ్యపైవివరాలుఅడిగి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎల్ఐపి ప్రోగ్రామ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టండి వెనుకబడిన విద్యార్థులకు (సి, డిగ్రూప్) ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా విద్యా ర్థుల హాజరు, జనరల్ రిజిస్టర్ వివరాలలో తేడా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఎజిఆర్ రిజిస్టర్, అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్లు పూర్తిగా నింపాలని ఆదేశించారు. 800 మందికిపైగా విద్యార్థులు ఉన్నపాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు.

**ఎన్ఎంఎంఎస్, లైబ్రరీ, ల్యాబ్ పరిశీలన:** కలెక్టర్ విద్యార్థులను అడిగి ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల సంఖ్య, లైబ్రరీలో ఉన్న పుస్తకాల లభ్యత, పార్ట్ 1, పార్ట్-2 పుస్తకాలు అందాయా అనే విషయాలను



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్ పరికరాలను పరిశీలించారు. క్రీడా సామాగ్రిపై ఆసక్తి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న క్రీడా సామాగ్రి గురించి అడగగా, వారు వాలీబాల్, ఫుట్‌బాల్, బ్యాట్, చెస్ వంటి ఆట వస్తువులు ఉన్నాయని, రోజూ క్రీడల్లో పాల్గొంటామని తెలిపారు. మరుగుదొడ్లు మంజూరు చేస్తానన్న కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు మరుగుదొడ్లు అవసరమని చెప్పగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే మంజూరు చేయిస్తాను"అని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఉన్న అధికారులు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎం. గోవిందరాజు, జిల్లా సెక్టోరల్ అధికారి శ్రీనివాస్,




రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్

సిఎంఓ రాజేందర్ కుమార్, మధ్యాహ్న భోజన పథకం ఇన్‌ఛార్జ్‌యాదయ్య, మండలవిద్యాశాఖ అధికారి బాల కిష్టప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత పాల్గొన్నారు.

## చేప పిల్లలు రెట్టింపు

- సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- గతేడాది 23.86లక్షలు.. ఈ ఏడాది 49.53లక్షల చేపపిల్లలు
- హర్షం వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు



(ఫైల్)

**జడ్చర్ల, అక్టోబర్30, ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలోని 389 పెరీనియల్, సీజనల్ చెరువులలో గత ఏడాది కంటే రెట్టింపు సంఖ్యలో చేప పిల్లలను వదలనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. గత ఏడాది నియోజకవర్గంలోని చెరువుల్లో 23.86 లక్షల చేప పిల్లలను వదలగా, ఈ ఏడాది 49.53 లక్షల చేప పిల్లలను చెరువుల్లోకి వదలనున్నట్లు తెలిపారు. గత ఏడాది డిమాండ్ లో 50 శాతం మాత్రమే చేప పిల్లలను ప్రభుత్వం సరఫరా చేయగా, ఈ విషయాన్ని తాను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఏడాది 100శాతం చేపపిల్లలను ప్రభుత్వంసరఫరా చేస్తోందని చెప్పారు. తన వినతిపై స్పందించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో మొత్తం 389 చెరువులు ఉండగా వీటిలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు ఎప్పుడూ నీళ్లు ఉండే పెరీనియల్ చెరువులని, మిగిలినవి వర్షా కాలంలో కురిసే నీటితో నిండే సీజనల్ చెరువులని గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఏడాదిలో కూడా వర్షాలు పుష్కలంగానే కురిసినా అప్పట్లో చెరువులకు సరఫరా చేయాల్సిన చేప పిల్లల్లో 50 శాతం మాత్రమే సరఫరా చేసారని, ఇది అంతకు ముందు ఏడాది చేసిన సరఫరా కంటే తక్కువని చెప్పారు. దీని వల్ల చేపల వేటతో పొట్ట పోసుకొనే ముదిరాజులు నష్టపోతారనే విషయాన్ని లేఖ ద్వారా అప్పట్లోనే తాను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వచ్చే ఏడాదిలో 100శాతం చేప పిల్లలపంపిణీకి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని గుర్తు చేసారు. నస్రుల్లాబాద్, మిడ్జిల్ పెరీనియల్ చెరువులకు గత ఏడాది 90 వేల చేప పిల్లలను మాత్రమే సరఫరా చేయగాఈ ఏడాది 1.80 లక్షల చేప పిల్లలు సరఫరా చేయనున్నారని తెలిపారు. పెరీనియల్ చెరువులకు బొత్స, రౌట, మ్రిగాల రకాలకుచెందిన చేప పిల్లలను అందిస్తారని చెప్పారు. చేపపిల్లల సమస్యను పరిష్కరించి ముదిరాజులు ఆర్థికంగా బలోపేతం కావడానికి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి కృతజతలు తెలిపారు.

## సమస్యలు గుర్తించి..పరిష్కరించి..

- ప్రజా బాటలో పాల్గొన్న మహబూబ్‌నగర్ విద్యుత్ శాఖ ఎస్ఈ రమేశ్, డీఈ చంద్రమౌళి
- జడ్చర్ల మున్సిపాలిటీలోని 7వ వార్డులో పర్యటన



సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఈ రమేశ్, చిత్రంలో డీఈ చంద్రమౌళి

**జడ్చర్ల, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** విద్యుత్ అధికారులు ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని 7వ వార్డులో పర్యటించారు. కాలనీల్లో విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏడో 7వ వార్డు కౌన్సిలర్ గుండు ఉమాదేవి విద్యుత్ శాఖ అధికారులను సాధారంగా ఆహ్వానించి, విద్యుత్ శాఖ అధికారులను సన్మానించారు. విద్యుత్ శాఖ అధికారులతో కలిసి 7వ వార్డులోని విద్యుత్ సమస్యలపై వివరించారు. వార్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, అవసరం ఉన్న చోట నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని, లో ఓల్టేజ్ సమస్యగురించి తెలిపారు. పాత ట్రాన్స్పార్మర్ స్థానంలో కొత్త 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. కౌన్సిలర్ చెప్పిన సమస్యలపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు త్వరలోనే వార్డు లో గల విద్యుత్ సమస్యలు పరిష్కరించి నూతన స్తంభాలను కొత్త ట్రాన్స్పార్మర్ ఏర్పాటుకు కృషి చేయిస్తామని తెలియజేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు అధికారులు దృష్టికి తీసుకురవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఎస్ఈ రమేష్, డీఈ ఐ చంద్రమౌళి, ఏడీఈ చంద్ర శేఖర్, వెంకటేష్, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేష్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నర్సి రెడ్డి, కృష్ణా రెడ్డి, రాజేష్, పడాల రంగయ్య వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఊట్కూర్‌లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్

**ఊట్కూర్, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కృష్ణ-వికారాబాద్ నూతన రైల్వే లైన్‌లో భాగంగా ఉట్కూర్ మండలంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న కృష్ణ-వికారాబాద్ రైల్వేలైన్ కల సాకారమవుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. అయితే రైల్వే శాఖ రూపొందించిన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లో ఉట్కూర్ పేరు లేకపోవడం విచారకరమని తెలిపారు. డీపీఆర్‌లో కేవలం కృష్ణ, మక్తల్, నారాయణపేట, దామరగిద్ద, బాలం పేట, దౌల్తాబాద్, కొడంగల్, పరిగి, వికారాబాద్ స్టేషన్ల పేర్లు మాత్రమే ఉన్నాయని కానీ రైల్వే మార్గం ఉట్కూర్ మండలంలోని అనేక గ్రామాల మీదుగా ప్రయాణించేలా ఉండటంతో ఇక్కడ స్టేషన్ అవసరం ఉందని పేర్కొన్నారు. ఇటీవల రైల్వే శాఖ సాంకేతిక, ఆర్థిక అంశాలపై తుది సర్వేలుపూర్తి చేసి సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేసి రైల్వే బోర్డుకు అందజేసిందని, భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.438 కోట్లు కేటాయించి ఆమోదం తెలిపిందని వివరించారు. మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఉట్కూర్ మండలానికి రైల్వేస్టేషన్ ఏర్పాటు చేస్తేపరిసర గ్రామాలకు రవాణా సౌకర్యం కలుగుతుంది. రైతులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు అందరూ లబ్ధి పొందుతారు. అందువల్ల ఎంపీ డీకే అరుణ, మంత్రి డా. వాకిటి శ్రీహరి వెంటనే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఉట్కూర్‌లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేయాలి"అని విజ్ఞప్తి చేశారు. రాజాగౌడ్, కేబి ఆంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ -శ్రీశైలం ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిపివేత

**మొదటి పేజీ తరువాయి భాగం..**

మొల్గర వెళ్ళే మార్గంలో వాహనాలు వెళ్లకుండా అర్అండ్‌బి రోడ్డు దెబ్బతింది. అదేవిధంగా మండలంలోని ఉప్పరి పల్లి మీదుగా మామిళ్ళపల్లి గ్రామానికి వెళ్లి రహ దారి 2023, 24 సంవత్సరంలో సిఆర్ఆర్ గ్రాంట్ కింద 2.97 కోట్లతో 3.3 కిలోమీటర్ వరకు బిటి రోడ్డు పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణ మధ్య గుత్తేదారులు వేశారు. ఈ రోడ్డును తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభించిన సంవత్సరంన్నర కాలంలోనే రోడ్డు ధ్వంసం ఇటీవల ఎన్‌డిఆర్‌ఎఫ్ నిధుల కింద 20 లక్షలతో పనులు పనులు పూర్తికాక ముందే మంగళ, బుధవారంలో మొంథా తుఫాన్ తాకిడికి ధ్వంసం అయింది. ఈ మార్గం గుండా వరద తాకిడికి దెబ్బతినకుండా ఇంజనీరింగ్ అధికారులు పకడ్బందీగా పనులు చేపడితే ఈ దుస్థితి ఏర్పడేది కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలా నిధులు మంజూరు చేస్తూ వరద తాకిడికి ధ్వంసం అయ్యేలా పనులు చేయకుండా నాణ్యత చేసే విధంగా చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ సొమ్ము వరదల తాకిడికి జలమయమైనట్లు ఈ ప్రాంత వాసులు వాపోతున్నారు.

**సహాయక చర్యలు ముమ్మరం:** డిండి అలుగు పై భాగంలో లతీపూర్ గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారులు కడారి గణేష్, అతని భార్య సువర్ణ లు మంగళవారం నుంచి రాత్రింబవళ్లు అక్కడే ఉండిపోయారు. అచ్చంపేట డిఎస్పీ పల్లె శ్రీనివాసులు కు స్థానికులు సమాచారం అందివ్వడంతో గురువారంఉదయం జాతీయ రహదారి నుంచి బాధితులు ఉన్న ప్రాంతానికి తాళ్ల సాయం ద్వారా వారికి భోజనం అందించారు. వారు గొర్రెల కాపర్లు కావడంతో వారిని సురక్షిత ప్రాంతానికి తీసుకొచ్చారు. అదేవిధంగా పెద్దాపూర్ నుంచిరాజనగరం వెళ్లే రైతులకు తాళ్ల సాయంతో వ్యవసాయ పొలాలకు వెళ్లారు.




ఉప్పునుంతల నుంచి సదగోడు, మొల్గర మీదుగా కల్వకుర్తి వెళ్లే ప్రధాన రహదారి ధ్వంసమైన దృశ్యం

## బాల్య వివాహాల నివారణకు అధికారులు కసరత్తు



మాట్లాడుతున్న మండల అధికారులు

**మద్దూరు, అక్టోబరు30 ప్రభాతవార్త:** బాల్య వివాహాలు సామాజిక సమస్యగా మారకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మద్దూరు మండల అధికారులు నిర్ణయించారు. గురువారం మండల కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అధికారులు బాల్య వివాహాల నివారణపై చర్చించారు. మద్దూరు మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోఎంపీడీవో వి.శ్రీధర్, తహసిల్దార్ మహేష్ గౌడ్, ఎంపీఓ, రామన్న, ఏఎస్ఐ బాలయ్య, సిడిపిఓ, వెంకటేశ్వరమ్మ, ఐకెపి ఏపీఎం కృష్ణవేణి, ఏఎస్ఐ సూపర్‌వైజర్లు, జిల్లా టీం సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహాలపై కఠినంగా నిఘా ఉంచి, అటువంటి వివాహాల సమాచారం లభించిన వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అధికారులు మాట్లాడుతూ బాల్యవివాహాలు బాలికల భవిష్యత్తును చెడగొట్టే సామాజిక వ్యాధి. ప్రతి గ్రామంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తాం. తల్లిదండ్రులు, గురువులు, గ్రామ పెద్దలు కలిసి ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కృషి చేయాలి" అని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రతి పంచాయతీ స్థాయిలో పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ ద్వారా బాల్య వివాహాల నివారణ చర్యలు చేపడతామని తెలిపారు. అధికారుల సమన్వయంతో త్వరలో విస్తృత అవగాహన సదస్సులు, ర్యాలీలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## భూత్పూర్ సగర సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**భూత్పూర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** జిల్లా సగర సంఘం సర్వసభ్య సమావేశం గురువారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు ప్రణిల్ చందర్ సగర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సగర సంఘం భూత్పూర్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అధ్యక్షుడిగా బంగారు సత్యనారాయణ సగర, ఉపాధ్యక్షుడిగా ఆలేటి రామచంద్రయ్య సగర, ప్రధాన కార్యదర్శిగా జాజుల తరుణ్ సగర, కోశాధికారిగా బంగారు రాధాకృష్ణ సగర, సలహాదారుడిగా బోయిన్‌పల్లి మల్లేష్ సగర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదేవిధంగా సగర యువజన సంఘం అధ్యక్షుడిగా దామని మల్లేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఆలేటి రమేష్ సగర, కోశాధికారిగా ఉప్పరి శేఖర్ సగర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణిల్‌చందర్ సగర, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుడ్డన్న సగర, సగర యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ సగర, జిల్లా మాజీ అధ్యక్షులు ప్రేమ్‌సాగర్ సగర, గోవర్ధన్ సగర, మోహన్ సగర తదితరులు నూతన కమిటీ సభ్యుల్ని శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్ సగర మాట్లాడుతూ భూత్పూర్ నూతన కమిటీ మండలంలోని ప్రతి



భూత్పూర్ మండల నూతన కమిటీకి ఎన్నికైన నూతన సభ్యులు

గ్రామంలో సగర సంఘాలేర్పాటు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు పోటీ చేసి గెలిచి సగరుల గొప్పతనాన్నిచాటాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం మహబూబ్‌నగర్ రూరల్ మండల అధ్యక్షుడు సవారి సత్యం సగర, కోశాధికారి చక్కెరశేఖర్ సగర, యువజన సంఘం కోశాధికారి బాలకృష్ణ సగర, నెహ్రూనగర్ సగర యువజన సంఘం అధ్యక్షులు బుదురు శేఖర్ సగర, భాస్కర్‌సాగర్ సగర, ఎస్ రాము సగర, అనేలి తిరుపతయ్య సగర, ధమని మల్లేష్‌సగర, రాజు, చుక్కల భగవంతు, బోయిన్‌పల్లి అంజనేయులు, బంగారి కేశవులు, రాజు, మహేష్, బుచ్చన్న, గోపన్నపల్లి చంద్రశేఖర్, చెన్నకేశవులుతో పాటు భూత్పూర్ మండల వివిధ గ్రామాల సగరులు పాల్గొన్నారు.

## స్థానికంలో స్తబ్ధత

- ప్రభుత్వ అప్పీల్‌ను హైకోర్టు కొట్టివేయడంతో రాజకీయ నిశబ్ధం
- కోర్టులో 42శాతం బిల్లు వీగిపోవడంతో స్థానికంలో బీసీ నేతల్లో నైరాశ్యం
- ఆశనిపాతంగా మిగిలిన బీసీల 42శాతం రిజర్వేషన్ ?

**భూత్పూర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** సరిగ్గా నెలరోజుల క్రితం స్థానిక నాయకుల్లో ఉన్న వాడీవేడి నేడు తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టి పాస్ చేయించి ఎన్నికల నోటిఫి కేషన్ విడుదల చేసింది. దీన్ని సవాల్ చేస్తూ రాజ్యాంగంలో యాభై శాతానికి మించి రిజర్వేషన్లు ఉండరాదనిరెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో స్థానిక సంస్థల ఎన్నికల లొల్లి మళ్లీ మొదటికి వచ్చింది. అంతవరకు నాయకులు, పార్టీల్లో ఉన్న సందడి ఒక్కసారిగా నిశబ్ధమేర్పడింది. పక్షం రోజుల క్రితం యాభై శాతం రిజర్వేషన్ మించకుండా ఎన్నికలు నిర్వహించాలని ,పాత పద్దతి లోనే ఎన్నికలు నిర్వహించాలని 42శాతం రిజర్వేషన్‌ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేసి పాతపద్దతిలోనే ఎన్నకలు నిర్వహించాలని, అన్ని రిజర్వేషన్లు యాభై శాతానికి మించకూడదని సూచించడంతో బీసీ నాయకుల గుండెల్లోఒక్కసారిగా పిడుగు పడినట్లయింది. హైకోర్టు తీర్పు వెలువడక ముందు ఆయా పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలిచి స్థానికాలలో పట్టును సాధించేందుకు ఆయా పార్టీలు విఫలయత్నాలు చేస్తున్నాయి. అధికార పార్టీ కాంగ్రెస్ బీసీల కులగణన చేపట్టి బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించి తద్వారా బీసీల సాను భూతితో ఎక్కువ మార్కులు కొట్టేసి ఓటు బ్యాంకును సంపాదించి స్థానిక ఎన్నికలలో తమ అభ్యర్థుల్ని గెలిపించుకుని విజయకేతనం ఎగుర వేయా లని కృషిచేస్తుండగా, అధికారపార్టీ గత ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తూ ప్రజల్లో తద్వారా ఓట్లను సాధించుకోవాలనే కృతనిశ్చయంతో బీఆర్ఎస్ తన వంతు ప్రయత్నం చేస్తోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచు పదవులలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించు కునేందుకు మండల, గ్రామ స్థాయిలలో ప్రత్యేక సమావేశాల నేర్పాటు చేసుకుని అభ్యర్థుల ఎంపిక కోసం వ్యూహ రచన చేస్తోంది. ఇక జాతీయ పార్టీ బీజేపీ స్థానికంలో పట్టు సాధిం చేందుకు తన వంతు కృషిచేస్తోంది. జిల్లా, నియోజకవర్గ స్థాయిలలో పార్టీ ఇంచార్జి నేతలు తమ నియోజకవర్గ పరిధిలోని మండలా లు, పట్ట ణాలలో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ ఓటు బ్యాంకును సంపాదించేందుకు కృషి చేస్తు న్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బ తిన్న బీఆర్ఎస్ స్థానిక సంస్థల్లోనైన సాధ్యమైనన్ని సీట్లు గెలిచి, స్థానికాల్లో పట్టును సాధించి తమ ప్రాభవాన్ని చాటుకోవాలని తహతహ హలాడుతోంది. పాలమూరు ఉమ్మడి జిల్లాల్లో స్థానిక సమరానికి సంబంధిత జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి ఐదు జిల్లాల్లో మొత్తం 800 ఎంపిటీసీ, 77ఎంపిపి, జెడ్పీటీసీ, ఐదు జిల్లా పరిషత్ చైర్మన్ల స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో మహబూబ్‌నగర్, జోగళాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాల ఒక్కొక్కటి చొప్పున జిల్లా పరిషత్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహిం చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇదేవిధంగా జోగుళాంబ గద్వాలకు 13చొప్పున జెడ్పీటీసీ, ఎంపిపి స్థానాలు, 142 ఎంపిటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఇదే విధంగామహబూబ్‌నగర్ జిల్లాకు 16జెడ్పీటీసీ, ఎంపిపి స్థానాలు, 175 ఎంపిటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. నాగర్‌కర్నూల్ జిల్లాకు 20చొప్పున జెడ్పీటీసీ, ఎంపిపి స్థానాలు, 214 ఎంపిటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తారు. ఇదే విధంగా నారాయణ పేట జిల్లాకు 13చొప్పున జెడ్పీటీసీ, ఎంపిపిస్థానాలు, 136ఎంపిటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వనపర్తి జిల్లాకు 15 చొప్పున జెడ్పీటీసీ, ఎంపిపి స్థానాలు, 133 ఎంపిటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్ష స్థానానికి, 10ఎంపీటీసీ స్థానాలకు, ఓ జెడ్పీటీసీ స్థానానికి అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ల మధ్య గట్టి పోటీ ఉండగా ,మూడో స్థానంలో బీజేపీ తన ప్రాభవాన్ని చాటుకునేందుకు ప్రయత్నిస్తోందనే చెప్పాలి. వీలైనంత తొందరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారని నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపిపి పదవులనాశించే ఆశావహుల్లో ఉత్సాహం రెట్టింపయింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ధీటుగా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను టికెట్లు నాశించే స్థానిక ప్రజాప్రతినిధులు ఓ సవాల్‌గా స్వీకరించి ఎలాగైనా గెలిచితీరాలనే తాపత్రయంతో పాటు మితి మీరిన ఆసక్తిని కనబరుస్తున్నారు. భూత్పూర్ మండలంలో పది ఎంటీటీసీలు, పంతొమ్మిది సర్పంచి స్థానాల గాను ఎన్నికలు జరుగనున్నాయి. భూత్పూర్ మండలంలో 19సర్పంచి స్థానాల్లో దాదాపుగా 15 వరకు బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే గెలుపొందారు. ఇక ఎంపిటీసీ స్థానాల విషయాని కొస్తే మండలంలో మొత్తం 10 స్థానాలకు ఎన్ని కలు జరుపనున్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గత అసెంబ్లీ ఎన్నికల హవా కొనసాగించాలని చూస్తుంటే, ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం కాంగ్రెస్ గతంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని, రైతు బంధు అందరికి అందివ్వలేక పోయిందని పేర్కొంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తమ వంతు ప్రయత్నాలు సాగిస్తోందనే చెప్ప వచ్చు. ఇక కేంద్రంలో అధికారం చేపట్టి మూడు సార్లు హాట్రిక్ సాధించిన ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక సంస్థలో తమ సత్తాచాటు తుంద నే ధీమాను బీజేపీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా స్థానిక ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42శాతం రిజర్వేషన్ ప్రకారంజరుగుతాయా..?లేకుంటే హైకోర్టు ఆదేశాను సారం పాతపద్దతిలోనే జరుగుతాయా..? అన్న మీమాంస ప్రతి ఒక్కరిలో నెలకొంది. ఈ విషయంలో సంగ్దిద్దంలో పడ్డ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలపై ఏం నిర్ణయం తీసుకుంటుందోనని పలువురు రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయాలతో పాటు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

శాఖలు అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్రరోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమట రెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండాసురేఖ, తదితరులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి జిల్లా ఎస్.పి.డి జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## ఆల రఘుపతిరెడ్డికి ఘన నివాళి



**భూత్పూర్, అక్టోబర్30, ప్రభాతవార్త:** భూత్పూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి ఆల రఘుపతిరెడ్డి వర్ధంతిని గురువారం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లోని డబుల్ బెడ్ ఇళ్ల సముదాయంలో మాజీ ఎమ్మెల్యే ఆల కుటుంభీకులు నిర్వహించారు. డబుల్ బెడ్ ఇళ్ల సముదాయంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఆల రఘుపతిరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సత్తూర్ నారాయణ గౌడ్, టి మురళిధర్‌గౌడ్, ఆల శ్రీకాంత్‌రెడ్డి, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, నర్సింహులుగౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, నర్సింహులు, గడ్డం రాములు, ఎండి షాకీర్, బాల్‌రెడ్డి, అంజనేయులు నాయక్, గడ్డం ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సారిక టౌన్‌షిప్‌లో 2కె రన్ నేడు

**భూత్పూర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఏడున్నర గంటలకు భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సారిక టౌన్‌షిప్‌లో 2కె రన్ నిర్వహిసున్నట్లు భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్‌లు తెలిపారు. దేశమంతా, మనమంతా ఒక్కటేనని ఐక్యతను చాటిచెప్పే ఈ 2కె రన్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం అందజేత



**లింగాల, అక్టోబరు30 ప్రభాతవార్త:** మండలంలోని బాకారం గ్రామానికి చెందిన దేరంగుల శ్రీనివాసులు రూ.80 వేలు గురు వారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు గౌడ్‌కు చెక్కును అంద జేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ గ్రామభద్రత కోసం సీసీ కెమెరాలు కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు తోడ్పడతాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం ఇచ్చిన సందర్భంగా దేరంగుల శ్రీనివాసులును ఎస్ఐ అభినందనలు తెలిపారు. ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని సూచించారు.

## ఆర్థిక సహాయం అందిస్తే డాక్టర్ నవుతా..



**మక్తల్ టౌన్, అక్టోబరు30 ప్రభాతవార్త:** మక్తల్ మండలం చిట్యాల గ్రామం ఆదివాసి ఏకలవ్య సిల్మర్తి ఇందు పదవ తరగతిలో 9.5 ఇంటర్‌లో 950 నీట్ కోచింగ్ వరకు ప్రభుత్వ గురుకుల కళాశాలలో విద్యాభ్యాసం చేసింది. తల్లి రాధిక, తండ్రి చిన్నప్ప రోజువారి కూలీలు వీరికి ముగ్గురు అమ్మాయిలు. ఈ కుటుంబానికి ఎటు వంటి వ్యవసాయ భూములు ఆస్తులు లేవు. నిరుపేద కుటుంబం చిన్న ఇంట్లో ఉంటూ ముగ్గురు అమ్మాయిలను గురుకులలో చదివించింది. పెద్దఅమ్మాయి పేరు ఇందు నీట్ ఎంబీబీఎస్ వరంగల్ ప్రైవేట్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. చదువుకొనుటకు అలాగే ఖర్చులతో సహాఒక్క లక్షఇరవై వేల రూపాయలు చెల్లించాల్సిన అవసరం ఉంది. కానీ ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఎవరైనాఆర్థిక సహాయంచేస్తారేమోనని ఎదురుచూస్తోంది. ఎవరైనా ఆర్థిక సాయంచేసే దాతలు ఫోన్: 6305646827 నంబరుకు సంప్రదించి సహాయం చేయాలని సిల్మర్తి ఇందు కోరుతున్నది.

